తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
9 ఏప్రిల్ 2026

పేజీలు - 8

Follow :




# చైన్ సిస్టమ్ మోసాల వల

- కట్టిన డబ్బులు సంవత్సరంలోపు డబల్, త్రిబుల్ అవుతాయంటూ మాయమాటలు
- లక్షల్లో ఆదాయం కోల్పోతున్న జనం



**గోవిందరావుపేట (జనం సాక్షి) :** ప్రతినెల వేల ల్లో లక్షల్లో ఆదాయం వస్తుందని, ఒక్కసారి డబ్బు చెల్లిస్తే సంవత్సరంలో డబుల్ అవుతాయని, పలు కంపెనీల పేర్లతో స్థానికులు జనాలను మోసం చేస్తున్నారు. 10,000 రూపాయలు మా కంపెనీలో డిపాజిట్ చేస్తే సంవత్సరం తిరక్కముందే డబుల్ అవుతుందంటూ పలు గ్రామాలలో నిరుద్యోగ యువత.బంధువులను.



మిత్రులను శ్రేయోభిలాషులను మోసం చేస్తూ కంపెనీ చేతులు ఎత్తేస్తే చేసేది ఏమీ లేక ఇబ్బందుల పాలైన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇవి కాక చైన్ సిస్టం లింక్ సిస్టం అంటూ మీరు చేరడంతో పాటు మరో ఇద్దరిని చేర్పిస్తే మీ అమౌంటు డబల్, ఒక్కోసారి అదృష్టం బాగుంటే త్రిబుల్ స్థాయిలో అవుతుందని ఆ ఇద్దరు మరో ఇద్దరిని చేరుస్తూ పోవడం వల్ల మీ ఆదాయం ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగి కంటే అదనంగా వస్తుందని కలెక్టర్ కన్నా ఎక్కువ సంపాదించవచ్చని ఆశ చూపుతూ అమాయకుల డబ్బును లూటీ చేస్తున్నారు. ఈ ప్రలోభాలకు ప్రభుత్వ ఉద్యోగస్తులు కూడా తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద వ్యాపారం చేస్తూ మోసపోయిన వారు కూడా లేకపోలేదు. మీ సొమ్మును మా కంపెనీ షేర్ మార్కెట్లలో పెడుతుందని, ఎక్స్పోర్ట్ కంపెనీలలో పెట్టుబడిగా పెడుతుందని దీనివల్ల ఏడాది తిరక్క ముంద మీ డబ్బులు డబుల్ త్రిబుల్ అవుతాయంటూ లేనిపోని ఆశలు కల్పిస్తూ పేదల సొమ్మును కొల్లగొట్టేస్తున్నారు. మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా బజాజ్ అలెంజ్, పెరాల్స్, జనప్రియ, షేప్ షాప్, సహారా సంస్థలలో. మండలంలోని పలు గ్రామాలను ఏజెంట్లు వారి బంధువులను మిత్రులను పిచ్చిపిచ్చిగా వేల రూపాయ ల్లో మోసం చేశారు. బంధుత్వానికి మిత్రునికి దూరంగా కూడా ఇప్పటికీ ఉన్నారు. మోద్దులగూడెం గ్రామానికి చెందిన ఒక మహిళ తన ఆదాయం నెలకు కొన్ని లక్షల పైన సంపాదిస్తున్నానంటూ మండల వ్యాప్తంగా సుమారు 200 మంది కి పైగా మహిళలను మోసం చేసిందంటే ఆశ్చర్యం కలియుగ మానదు. తనకు చదువు రాదని అయినా వెనుకడుగు వేయలేదని మొక్కవోని ధైర్యంతో ముందుకు పోతున్నానని మీరు కూడా నా స్థాయిలో ఉండాలని నెలకు లక్షల్లో సంపాదించాలని మభ్యపెట్టి మిగతా 9లో..



# నకిలీ విత్తనాల నియంత్రణపై కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 8,(జనంసాక్షి) :** నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ. సి. పి.లు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు లతో కలిసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో నకిలీ పత్తి విత్తనాలను అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాల వినియోగం వలన కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించడంతో పాటు నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేసే దళారులు, విక్రయదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి మండలానికి పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారు సమన్వయంతో నకిలీ విత్తనాల సరఫరా చేసే దళారులపై చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు మిగతా 9లో..

## ఎన్నికల ఈవిఎం గోదాంను
# సందర్శించిన కలెక్టర్




**భూపాలపల్లి బ్యూరో/ కాళేశ్వరం , ఏప్రిల్ 09, ( జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలలో ఉన్న ఎన్నికల ఈవీఎం గోదాం ను ఆకస్మికంగా పరిశీలించారు. గోదాం భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి అనంతరం లాక్ బుక్ లో సంతకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదాంను పరిశీలించడం జరిగిందని తెలిపారు. గోదాం ను నిరంతరం పటిష్ఠ భద్రతా నిబంధనల నడుమ పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తరచూ పరిశీలించాలని ఆదేశించారు. అదేవిధంగా గోదాంలో ఎప్పటికప్పుడు పహారా విధుల నిర్వహణ, రిజిస్టర్లలో సరైన నమోదు మరియు సాంకేతిక సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత మరియు భద్రత అత్యంత కీలకమైన అంశాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నిద్రావ్యవస్థలో సివిల్ సప్లై అధికారులు!

- అక్రమ వసూళ్ల వ్యవహారంలో అధికారుల పాత్ర నిజమేనా...?
- గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు ఎక్కడ...!
- లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్న పట్టింపు లేని సివిల్ సప్లై అధికారులు






గ్యాస్ ఏజెన్సీపై సివిల్ సప్లై అధికారుల ఉదాసీనత!

అధనంగా వసూళ్లు!

జనంసాక్షి
02 Apr 2026 - Page 1

**మంగపేట, ఏప్రిల్ 08 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని హెచ్.పి (హిందుస్థాన్ పెట్రోలియం) గ్యాస్ నిర్వాహకులు వినియోగదారుల నుండి అక్రమ వసూళ్ల వ్యవహారం బట్టబయలు ఆయన తనిఖీలు చేసి చర్యలు తీసుకోకపోవడంలో సివిల్ సప్లై అధికారుల పాత్ర తెర వెనుక ఉన్నట్లు ప్రజలు బహిర్గతంగా ఆరోపిస్తున్నారు. నిత్యం గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఇష్టానుసారంగా ప్రజలను నిలువు దోపిడితో వినియోగదారులను దోచుకుంటుంటే ఖండించాల్సిన అధికారులు కొమ్ము కాయడం ఏంటి అని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలో పాటు చుట్టుపక్క మండలాలైన ఏటూరునాగారం, వెంకటాపురం వంటి సుదూర ప్రాంతాలకు మండల కేంద్రం నుండే గ్యాస్ సప్లై చేయడం జరుగుతుంది. ఇలా నిత్యం సుమారు 300 నుండి 350 గ్యాస్ సిలిండర్లు బయటకు వెళుతున్నాయి. ఇలా ఒక్కొక్క గ్యాస్ సిలిండర్ పై సర్వీస్ ఛార్జ్ నెపంతో వినియోగదారుల నుండి సుమారు రూ.30 నుండి రూ. 50 రూపాయలు వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇలా వినియోగదారుల నుండి అక్రమంగా వసూలు చేసిన సొమ్ము సుమారు నాలుగు లక్షల రూపాయల పై మాటే. కానీ ఈ వ్యవహారం మండలంలో కొన్నేళ్లుగా నడుస్తున్న తనిఖీలు చేసి కట్టడిచేయాల్సిన సివిల్ సప్లై అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. అక్రమ వసూళ్ల వెనక సివిల్ సప్లై అధికారులు ఉన్నట్టు ప్రజలు బహిర్గతంగా ఆరోపిస్తున్నారు. అదే విధంగా గ్యాస్ ఏజెన్సీ లో డెలివరీ బాయ్స్ గా విధులు నిర్వహిస్తున్న కొందరు ఏకంగా తమ సొంతంగా వాహనాలను కొనుగోలు చేసి గ్యాస్ ఏజెన్సీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకొని వినియోగిదారుల నుండి మిగతా 9లో..

## ఏప్రిల్ 10న ఉచిత ఆయుష్ మెడికల్ క్యాంప్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో / కాళేశ్వరం , (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం మరియు ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఆయుష్ డైరెక్టర్ డా. శ్రీకాంత్ బాబు మరియు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డా. ప్రమీల దేవి ఆదేశాల మేరకు ఏప్రిల్ 10 శుక్రవారం రోజున హోమియోపతి పితామహుడు శామ్యూల్ హనుమాన్ జయంతి సందర్భంగా ఉచిత ఆయుష్ మెడికల్ క్యాంపు నిర్వహించబడుచున్నట్లు జిల్లా ఆయుష్ వైద్యురాలు డా. తనూ జా రాణి తెలిపారు. ఈ సందర్భంగా 10వ తీదీన ఉదయం 6:30 నుండి 7:30 గంటల వరకు ఇల్లందు క్లబ్‌లో ఉచిత యోగా శిబిరం నిర్వహించబడునని అన్నారు. అనంతరం ఉదయం 9:30 గంటల నుండి భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని భవనంలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం నిర్వహిం చబడుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఆర్థరైటిస్, గ్యాస్ట్రిక్ సమస్యలు, కిడ్నీ సంబంధిత వ్యాధులు, చర్మ వ్యాధులు, రక్తపోటు మరియు మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందించబడునని అన్నారు. ఆయుర్వేద, హోమియోపతి మరియు యునాని వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలందరూ వినియోగిం చుకోవాలని ఆయుష్ వైద్యురాలు డా. తనూజా రాణి విజ్ఞప్తి చేశారు.

### నూతన వధూవరులను

## ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** నూతన వధూవరులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బుధవారం ఆశీర్వదించారు. చెన్నారావుపేట మండలంలోని శంకరం తండా గ్రామంలోని వాయిల్ తండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు జరుపుల నవీన్, అనిల్‌ల చెల్లి అలివేలు మంగమ్మ – రాజు నాయక్, పుల్లయ్యపోడు తండ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ అజ్మీర బాలాజీ – రజిత ల ప్రథమ పుత్రిక అక్షిత – మధుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, మాజీ సొసైటీ చైర్మన్ మురహరి రవి, జల్లి సర్పంచ్ యాట సుధాకర్, ములూక సాంబయ్య కవి, మాజీ సర్పంచ్ బోడ సమ్ము నాయక్, మండల యూత్ అధ్యక్షులు మంచోజు మనోజ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ కందికొండ విజయ్, మండల నాయకులు బానోతు లక్ష్మణ్ నాయక్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, మండల యువ నాయకులు భూక్య శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు అజ్మీర బిక్షపతి, వార్డ్ మెంబర్ హలవత్ రాజు, బానోతు దేవా, కొర్ర వాలు, బాలు, హలవత్ రవి, అజ్మీర కోటేష్, భూక్య కిషన్, గుగులోతు రవీందర్, అఖిల్, నవీన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాలోతు తండాలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు

**16 చింతల తండ గ్రామ సర్పంచ్ బానోత్ విక్రం**

**చెన్నారావుపేట, ఏప్రిల్ 8 (జనంసాక్షి):** పదహారు చింతల తండ గ్రామ పంచాయతీ పరిధిలోని మాలోతు తండలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తగిన చర్యలు చేపట్టినట్లు 16 చింతల తండ గ్రామ సర్పంచ్ బానోతు విక్రమ్ అన్నారు. బుధవారం మాలోత్ తండాలో ఉన్న నల్లాల బావికి నూతన మోటార్, స్టాటర్, వైర్లు, పైపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లీకేజీలు ఉన్నచోట మరమ్మత్తులు చేయించినట్లు వివరించారు. ఈ వేసవిలో తండాలోని ప్రజల దాహార్తిని తీర్చడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు స్వరూప నంద, బుజ్జి నర్సింహ, కార్యదర్శి రవికుమార్, సిబ్బంది పంతులు, తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలు బాలింతల ఆరోగ్య రక్షణకై సురక్షిత మాతృత్వ కార్యక్రమం




**భూపాలపల్లి బ్యూరో చీఫ్ / కాళేశ్వరం ,(జనంసాక్షి):** గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు తెలిపారు. బుధవారం భూపాల పల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమంలో మూడవ రోజు సేఫ్ మదర్ డే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. సేఫ్ మదర్ డే కార్యక్రమం ద్వారా గర్భధారణకు ముందు తీసుకో వాల్సిన జాగ్రత్తలు, చేయించు కోవాల్సిన వైద్య పరీక్షలపై అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు. గర్భధారణ తర్వాత ప్రతి గర్భిణీకి సమయానికి వైద్య సేవలు అందించడం, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం, పుట్టిన శిశువుకు తల్లిపాలు అందించడం ద్వారా తల్లి– బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లే దిశగా వెంటిలేటర్లు, సీటీ స్కాన్ యంత్రాలు ఏర్పాటు చేశామని, త్వరలోనే ఎంఆర్ఐ యంత్రాన్ని కూడా ప్రారంభించనున్నామని వెల్లడించారు. అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుండి కూడా ప్రజలు వైద్యసేవలకు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడు తూ తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, దాంతో ఆరోగ్యవంతమైన కుటుంబం, సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. వివాహానికి ముందు, తర్వాత, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన వైద్య పరీక్షలపై అవగాహన కల్పించడం సేఫ్ మదర్ డే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ ద్వారా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్యులు గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా వైద్య శాఖ అధికారి మధుసూదన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేంద్ర ప్రసాద్, కౌన్సిలర్లు, వైద్యులు, బాలింతలు, సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాల్లో ఆరోగ్య లక్ష్మి కమిటీల ఎన్నిక

**కాళేశ్వరం , (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామ పరిధిలో గల 6 అంగన్వాడి సెంటర్లకు బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆరోగ్య లక్ష్మి కమిటీలను ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి , మహాదేవపూర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ స్పందన ఆధ్వర్యంలో ఈ కమిటీల నియామకం జరిగింది. గ్రామ సర్పంచ్ లేదా వార్డ్ మెంబర్ చైర్ పర్సన్ గా , కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్ ఉండే కమిటీలో ఒక గర్భిణి , ఒక టీచర్ , ఏడుగురు మూడు సంవత్సరాల పిల్లల తల్లులు , ఇద్దరు వివో సభ్యులు , రిటైర్డ్ ఉద్యోగి , ఆశ వర్కర్ , కిషోర బాలిక మొదలగు వారితో సెంటర్ వారీగా 11 మంది సభ్యులతో కూడిన కమిటీని నియమించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవలు అన్నింటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ స్పందన అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్న అనుబంధ పోషకాహారం, పూర్వ ప్రాథమిక విద్య , వ్యాధి నిరోధక టీకాలు మొదలగు వాటి గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలు , బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చి భోజనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుధీర్ కుమార్ , స్థానిక స్కూల్ హెడ్మాస్టర్ రమాదేవి , గర్భిణీ స్త్రీలు , పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మహిళాకు పాము కాటు సర్పంచ్ పరామర్శ



**మల్హార్, (జనంసాక్షి):** మండల పరదిలోని పెద్ద తూండ్ల గ్రామానికి చెందిన తో గరి మల్లీశ్వరి వ్యవసాయ కూలి పనులు చేస్తుండగా పాము కాటుకు గురైంది. విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ బండారి నర్సింగం వెంటనే భూపాలపల్లి ప్రభుత్వ వంద పడకల హాస్పిటల్ కు వెళ్లి ఆమెను పరామర్శించి వైద్య గురించి సంబందిత డాక్టర్ ను అడిగి పరిస్థితి ని సమీక్షించారు. పాము కాటుకు గురైన మహిళా కు ధైర్యం చెపుతూ నేనున్న అని అధైర్యం పడద్దు అని వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. సర్పంచ్ తోపాటు ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, వార్డు సభ్యులు తాటికొండ కేశవచారి, గ్రామ పెద్దలు చంద్రు నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## దళిత విద్యార్థులపై వేధించిన ప్రొఫెసర్లను శిక్షించాలి




**సారంగాపూర్, (జనంసాక్షి):** కొన్ని రోజుల నుండి వివాదాస్పదంగా నిలుస్తున్న శాతవాహన యూనివర్సిటీలో గత కొంత కాలంగా యూనివర్సిటీలో జరుగు తున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తున్న విద్యార్థులను , ప్రొఫేసర్ లు కేసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తు వేధింపులకు దిగడమే కాకుండా ప్రశ్నిస్తున్న ధళిత విద్యార్థులను టార్గెట్ గా భయట వ్యక్తులకు పరోక్షంగా సపర్ట్ చేస్తూ ఎవరైతే ప్రశ్నిస్తున్న వారే లక్ష్యంగా యూనివర్సిటీలో అర్బన్ నక్సలైట్ లు ఉన్నారని ఫిర్యాదులు చేయించడం వంటివి చేస్తూ ధళిత విద్యార్థులను , ప్రొఫేసర్లను వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ యూనివర్సిటీలో సమగ్ర విచారణ జరిపి యూనివర్సిటీ వీసీ పై చర్యలు తీసుకోవాల్సిందిగా సారంగాపూర్ మండల అంబేడ్కర్ సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరుతూ సారంగాపూర్ మండల తహసీల్దార్ వినతి పత్రాన్ని అందజేశారు. . ఈ కార్యక్రమంలో బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు కొంతం మురళీధర్ , అంబేడ్కర్ సంఘ మండల అధ్యక్షులు పిల్లి నాగయ్య, మాజీ సర్పంచ్ ధేవి శంకర్ , ముత్యం , సాయేంధర్ , సుచిత్ కళ్యాణ్ , వికాస్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాన్ని

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట,(జనంసాక్షి):** మండలంలోని 16 చింతల్ తండ గ్రామానికి చెందిన బానోతు భిక్య బద్రి దంపతుల కుమార్తె స్రవంతి తన ఇద్దరు కుమారులు కౌశిక్, కార్తీక్ లు మృతి చెందడంతో మృతుల కుటుంబ సభ్యులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. అలాగే ముగ్గురి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, మాజీ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల యూత్ అధ్యక్షులు మంచోజు మనోజ్, మండల నాయకులు బానోతు లక్ష్మణ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ కందికొండ విజయ్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, గ్రామ అధ్యక్షులు గుగులోతు నరసింహ, నంద నాయక్, జూమ్లా, మోతిలాల్, రాజన్న, సుమన్, హరిచంద్, శ్రీను, వెంకన్న, బద్రు, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరలపై పోలీసుల దాడి

### కొయ్యురు ఎస్ఐ వద్లకొండ నరేష్



**మల్హార్, ఏప్రిల్ 08(జనంసాక్షి):** మండల పరదిలోని కొండం పేట గ్రామంలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నా స్థావరం పై కొయ్యురు పోలీసులు మెరుపు దాడులు చేసి దాదాపు అరువందల యాభై లీటర్ల పానకం ధ్వంసం చేశారు. ఇద్దరు నిందితులను అదుపులో కి తీసుకోని సుమారు ముప్పై లీటర్లు గుడుంబాను స్వాధీనపరుచుకున్న కొయ్యురు పోలీసులు.నిందితులపై కేసులు నమోదు చేసిన కొయ్యురు ఎస్సై వద్ల కొండ నరేష్ మాట్లాడుతూ ఇలాంటి అక్రమా కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యురు పోలీసులు పాల్గొన్నారు.


## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం



**భూపాలపల్లి బ్యూరో / కాళేశ్వరం ,(జనంసాక్షి):** లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిరోధక చట్టం అమలుపై జిల్లా సలహా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఎవరైనా స్కానింగ్ కేంద్రాల్లో ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తే రూ.10 వేలు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించ బడుతుందని హెచ్చరించారు. అలాగే జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు కచ్చితంగా వైద్య ఆరోగ్యశాఖ సూచనలను పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో పరికరాలను నిర్వహిస్తున్న వైద్యుల వివరాలు నమోదు చేయాలి అని అలాగే గర్భిణులకు సరిపడ కుర్చీలు, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలి అని ఆయన తెలిపారు.వైద్యుల వివరాలు, స్కానింగ్ రుసుములు గోడపై స్పష్టంగా ప్రదర్శించాలి అని గర్భిణుల స్కానింగ్ కు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేసి వారి సంతకాలు తీసుకోవాలి అని స్పష్టం చేశారు.లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేయాలి అని ప్రైవేట్ ఆస్పత్రులు మరియు స్కానింగ్ కేంద్రాలు గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు లింగ నిర్ధారణ నిషేధంపై అవగాహన కల్పించాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు పూర్తిగా నిషేధితమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలను గుర్తించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఓ డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ దేవేందర్, డాక్టర్ సుధాకర్ డాక్టర్ సంధ్య, ఎన్జీవో ప్రతినిధి శ్యాంప్రసాద్, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### కన్నెపల్లి పోలీస్ స్టేషన్ భవనం

## నిర్మాణ పనులను పరిశీలించిన సీపీ



**భీమిని (జనంసాక్షి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ కన్నెపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనం నిర్మాణ పనులు పూర్తై ప్రారం భోత్సవానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో,సీపీ గారు అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రారం భోత్సవానికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తిచేసి,ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ దేవయ్య, బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,ఎస్ఐ భాస్కర్ రావు ఉన్నారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్

### ప్రారంభించిన ఎస్పీ



**భూపాలపల్లి బ్యూరో/కాళేశ్వరం , (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ను బుధవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా జిల్లా లో నేర నియంత్రణ, పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహిం చబడనుంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ టెక్నాలజీ వినియోగంతో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన భద్రత అందించడమే లక్ష్యమని తెలిపారు. జిల్లా వ్యాప్తం గా సీసీ కెమెరాల మానిటరింగ్ ఈ కేంద్రం ద్వారా నిర్వహించబ డుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, వెల్ఫేర్ ఆర్ఐ సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## సివిల్ కార్యాలయంలో ప్రతిజ్ఞ దినం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 8, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని సివిక్ కార్యాలయంలో బుధవారం ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దినం నిర్వహించారు. ఈసందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, భగత్ సింగ్ బటుకేశ్వర్ దత్తుల స్ఫూర్తితో భారత కార్మిక వర్గంపై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. నేడు విదేశీ, స్వదేశీ పేరుతో బిజెపి, ఆర్ఎస్ఎస్ బడా కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని, లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల సమ్మె హక్కును లేకుండా, ఉద్యోగ భద్రత లేకుండా, 8 గంటల పని విధానాన్ని 12, 14 గంటలకు పెంచుతూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధంగా రూపొందించిందని అన్నారు. వాటిని కార్మికులపై అమలుకు పూనుకుంటున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు దేశ ప్రజలు తన నిరసనను తెలియజేసే హక్కులను హరిస్తూ, ఆర్ఎస్ఎస్ బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశంలో ఫాసిస్టు పాలన కొనసాగించుతుందని ఆరోపించారు. ఈ పరిస్థితులలో దేశంలోని ఈ పాసిస్ట్ ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా కార్మిక వర్గం భగత్ సింగ్, బట్కేశ్వర్ దత్తు స్ఫూర్తితో ప్రతిజ్ఞ చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సివిల్ డిపార్ట్మెంట్ వద్ద కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ, పాత చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ప్రతిజ్ఞ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు కొమురయ్య, వెంకటి, లింగన్న, శ్రీనివాస్, అరుణ్, దేవమ్మ, దుర్గ, అమూర్త, చంద్రకళ, లక్ష్మి పాల్గొన్నారు.

## ఆదర్శ కాలనీవాసుల ఆర్థిక సహాయం

### మృతురాలి కుటుంబానికి రూ. 12 వేల 900 అందజేత



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మృతురాలి కుటుంబానికి చెన్నారావుపేట ఆదర్శ కాలనీవాసులు ఆర్థిక సహాయాన్ని అందించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో పల్లకొండ సారమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఈ సందర్భంగా కాలనీవాసులు అంతా కలిసి రూ. 12 వేల 900 ఆర్థిక సహాయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కాలనీవాసులు కంది నారాయణరెడ్డి, గొడిశాల సురేందర్ గౌడ్, ఇళ్ల సూరయ్య, నరిగె శివరాజు, ఎర రవీందర్, పులి రమేష్, పాల్గొన్నారు.

## అంబేద్కర్ విజినరీ యూత్ అసోసియేషన్ ఎన్నిక



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మండలంలోని పాత మగ్దుంపురం గ్రామంలో అంబేద్కర్ విజినరీ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షులుగా గద్దల ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా అల్వాల శ్రీ పాల్, ప్రధాన కార్యదర్శిగా పరికి నవీన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ ఎన్నికలలో గ్రామ సర్పంచ్ నను మాస కరుణాకర్, ఉపసర్పంచ్ అల్వాల శ్రీనివాస్ , గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరస్వామి, వార్డు మెంబర్ జన్ను రమేష్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ గద్దె వద్ద యూత్ లోగో ప్రారంభించారు. ఈ సందర్భం గా సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా యువత ప్రగతి కోసం పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాదాసి రమేష్, ఎండి. ఫెరోజ్, మాదాసి రాజేందర్, మాదాసు సునీల్, సుంకరి కత్తి, ఎస్ కె ఫిరోజ్, మాదాసి చింటు, అల్వాల కిక్కు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ స్వాధీనం



**సారంగాపూర్,ఏప్రిల్ 8(జనంసాక్షి):** మండలంలో జాం గ్రామ శివారులో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీసులు స్వాధీనం చేసుకొని రెవెన్యూ తహసీల్దార్ అప్పచెప్పడం జరిగింది. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తి నవత్ గణేష్, జాం గ్రామస్తుడి గా తెలిసినది. అనుమతి లేకుండా చెరువుల నుండి వాగుల నుండి ఇసుక వెళ్తే కఠిన చర్యలు ఉంటాయని తాసిల్దార్ సంధ్యారాణి తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



**కమలాపూర్, ఏప్రిల్ 08 (జనంసాక్షి) :** కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను 5 మంది లబ్ధిదారులకు సర్పంచ్ మొండేద్దుల రమా నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ప్రజా పాలన పట్ల ప్రజలు సంతృప్తి గా ఉన్నారని అన్నారు. ప్రతిపక్షాలు ఓర్వలేని తనంతో విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రణవ్ బాబు సహకారంతో ఉప్పల్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో బైరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ మేడిపల్లి సిద్ధార్థ, వార్డు సభ్యులు మోతె రాజేష్, సముద్రాల సదయ్య, వెంగళ ప్రియాంక రవీందర్, ఎర్రబెల్లి రజిత శ్రీధర్ రావు, బండారి హర్షవర్ధన్, పసునూటి రానా ప్రతాప్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పూసల గణేష్, తాళ్ల శ్రీధర్, పసునూటి చంద్రమౌళి, మొండెద్దుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్**



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్ అన్నారు. బుధవారం ఆయన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మండలంలోని పెర్కపల్లి గ్రామంలో అయిదు లక్షల డిఎంఎఫ్టీ నిధులతో మంజూరు అయిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా అభివృద్దే లక్ష్యంగా నిధులు మంజూరు చేసి నియోజకవర్గాన్ని అగ్రభాగాన తీసుకెలుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, పెర్కపల్లి సర్పంచ్ జర్పుల సాయికిరణ్, ఉప సర్పంచ్ సింగతి శ్యామల, అధికార ప్రతినిధి బత్తుల రవి, లంబాడి తండా సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్, ఉప సర్పంచ్ రంగ ప్రశాంత్, వార్డు సభ్యులు బొలిశెట్టి సుధాకర్, అచ్చే స్వామి, చిలుముల వెంకటస్వామి, నాయకులు బాకం కొమురయ్య, సందేల మల్లేష్, సింగతి ప్రభాకర్, బాకం అంజయ్య, ముత్తే కొమురయ్య, కుదిరే తిరుపతి, సందేల రాజశేఖర్, బాకం నాగేష్, కుదిరే బాపు, కుదిరే రాజయ్య పాల్గొన్నారు.

### పోలీస్ వారి ఆధ్వర్యంలో

## యువతకు క్రీడా ప్రోత్సాహం



**గంగారం ఏప్రిల్ 8 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలంలోని బావురుగొండ గ్రామపంచాయతీ లో స్థానిక ఎస్సై రవికుమార్ వారి సిబ్బంది ఆధ్వర్యంలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది యువతకు క్రికెట్ బ్యాట్ కిట్ను అందజేశారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతు ందని, చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసులు సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముడిగ పోతయ్య, బిజెపి సీనియర్ నాయకులు ఈక నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు విజయ్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు యువత హర్షం వ్యక్తం చేశారు.

## భూసార పరీక్షలు చేయించుకోవాలి

**లక్ష్మణ చందా, ఏప్రిల్ 8 (జనంసాక్షి):**



మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ చందా క్లస్టర్ ఏ ఈ ఓ పవిత్ర రైతులకు భూసార పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా...వ్యవసాయ శాఖ నుండి మట్టి పరీక్ష చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా బుధవారం రోజున చింతల్ చందా గ్రామం లో ఉప్పు నరేశ్ అను రైతు చేనులో మట్టి శాంపిల్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్షలు చేయడం ద్వారా భూమిలో పోషకల శాతం తెలుస్తుందని, తద్వారా ఎరువులు ఎంత మద్దతులో వాడాలో తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల్ చందా గ్రామ సర్పంచ్ వోడ్నాల వెంకట్ , వ్యవసాయ విస్తరణ అధికారి వి. పవిత్ర మరియు రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయండి




**బెల్లంపల్లి, ఏప్రిల్ 8, (జనంసాక్షి):** దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి దేవి పోచన్న పిలుపునిచ్చారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో డిహెచ్పిఎస్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈసందర్భంగా దేవి పోచన్న మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ దళిత బంధు స్థానంలో దళితులకు అంబేద్కర్ అభయ హస్తం పేరున 12 లక్షల రూపాయలు ఇస్తామని దళితులను దగా చేసిందని ఆరోపిం చారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్స రాలు గడుస్తున్నా దేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నుండి దళితులపైన విపరీతంగా దాడులు, అత్యాచారాలు పెరిగాయని అన్నారు. బిజెపి అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరి స్తోందని అన్నారు. రాజ్యాంగబద్ధమైన సంస్థలను తన గుప్పిట్లోకి తెచ్చుకుని, ప్రజాస్వామ్య విలువ లను ఖూనీ చేస్తోందన్నారు. రిజర్వేషన్ల అమలులో జాప్యం చేస్తూ, పరోక్షంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ద్వారా సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కిందన్నారు. మతోన్మాద రాజకీయాల తో ప్రజల మధ్య చిచ్చు పెట్టి, సామాజిక సామరస్యాన్ని దెబ్బతీస్తోందని, మనువాద భావజా లాన్ని రుద్దడం ద్వారా సమాజాన్ని విడగొట్టే కుట్ర లు చేస్తోందన్నారు. కార్పొరేట్ సేవలో కేంద్ర ప్రభు త్వం సామాన్య ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, కేవలం కొద్దిమంది కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే బిజెపి పనిచేస్తోందన్నారు. ధరల పెరుగు దల, నిరుద్యోగంతో సామాన్యుడు అల్లాడుతుంటే, సంపద అంతా కొద్దిమంది చేతుల్లోకి వెళ్లేలా చేస్తూ సామాజిక అసమానతలను పెంచుతోందన్నారు. తక్షణమే కుల గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభు త్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపి, రిజర్వేషన్ల ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, దళితు లు, మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరి కట్టడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. సామాజిక న్యాయం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగుతుందన్నారు. అన్ని సామాజిక శక్తులు ఏకమై నియంతృత్వ పోరాటాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. డిహెచ్పిఎస్ రాష్ట్ర మహా సభలు ఈనెల 17 ,18 తేదీల్లో వరంగల్లో జరగనున్నాయని, ఈ మహాసభల్లో దళితుల అభివృద్ధి, దళితులపై జరుగుతున్న దాడులు, అసమానతలపై సమగ్రమైన చర్చ జరిపి భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకొని ఈ మహాసభల్లో ప్రజా పోరాటాలకు సన్నద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిప్ప నరసయ్య , జిల్లా సమితి సభ్యులు డిఆర్ శ్రీధర్, గుండా చంద్ర మాణిక్యం, రత్నం రాజం, మేకల రాజేశం, కొంకుల రాజేష్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోమాస గంగారాం, డిహెచ్పిఎస్ జిల్లా సమితి సభ్యులు బొల్లం సోనీ, బొల్లం తిలక్ అంబేద్కర్, గుండా శంకర్, గుండా ప్రశాంత్, ప్రదీప్, రాజేందర్, కిరణ్ లాల్ పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

**చిట్యాల, ఏప్రిల్ 08(జనంసాక్షి):** మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పకృతి వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమాలు కింద నిర్వహించిన శిక్షణలో రైతులు, కృషి సకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి స్వచ్ఛంద సంస్థ జిల్లా నోడల్ అధికారి మణికుమార్ పాల్గొని రైతులకు వివిధ అంశాలపై మార్గదర్శనం చేశారు. అదేవిధంగా నవాబ్ పేట , చింతకుంట రామయ్య పల్లి కి చెందిన సర్పంచులు ఉప సర్పంచులు హాజరై రైతులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువులు పురుగుమందుల వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోవడం పంట నాణ్యత దెబ్బతినడం రైతుల ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావాలు పడుతున్నాయని వివరించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు పకృతి వ్యవసాయం ఉత్తమ మార్గమని పేర్కొంటూ రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను అనుసరించాలని సూచించారు. శిక్షణలో భాగంగా జీవామృతం, నీమాస్త్రం, అజ్ఞాస్త్రం వంటి సేంద్రీయ ద్రావణాల తయారీ విధానాలను సవివరంగా వివరించారు. ఈ పద్ధతిలో పంటలను పురుగుల నుండి రక్షించడంతోపాటు నెలలో సూక్ష్మజీవుల పెరుగుదలకు దోహదపడతాయని దీని ద్వారా పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. తక్కువ వ్యవసాయంతో ఎక్కువ లాభాలు పొందే విధంగా ప్రకృతి వ్యవసాయం రైతులకు ఉపయుక్తమని స్పష్టం చేశారు. కృషి సకులకు ప్రత్యేక సూచనలు అందిస్తూ గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడంలో ముఖ్యపాత్ర పూజించాలని సూచించారు. రైతులు పరస్పర అనుభ వాలు పంచుకుంటూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లు రైతులకు శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో ప్రకృతి వ్యవసాయంపై చైతన్యం పెంపు పొందడంతో పాటు భవిష్యత్తులో సేంద్రీయ సాగును విస్తృతంగా ప్రోత్సహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు.




### వైభవంగా హిందూ సమ్మేళనం

## తరలివచ్చిన భక్తజనసందోహం

**కుబీర్, (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలోని పురా తన విఠలేశ్వర ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం ఊరంతటా ఆధ్యాత్మిక పండుగ వాతావరణాన్ని నింపింది. సమ్మేళనం సందర్భంగా నిర్వహించిన గోమాత పూజ, కుంకుమార్చన కార్యక్రమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం తో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, భక్తి గీతాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ కమలానంద భారతి స్వామీజీ భక్తులకు దిశానిర్దేశం చేశారు. హిందూ ధర్మం యొక్క విశిష్టతను, గొప్పతనాన్ని వివరిస్తూ.. ప్రతి ఒక్కరూ ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. మన సంస్కృతీ సంప్రదాయాలను తర్వాతి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సమ్మేళనంలో కుబీర్ పరిసర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# విద్యార్థులకు శారీరక మానసిక ఆరోగ్యం ముఖ్యం

- న్యాయమూర్తి నిర్మల గీతాంబా
- వరంగల్ తూర్పు డిగ్రీ కళాశాలలో ఆరోగ్య శిబిరం




**వరంగల్ ఈస్ట్, (జనంసాక్షి):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ వరంగల్ ఈస్ట్ కళాశాల నందు మెగా మెడికల్ క్యాంపును డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి న్యాయమూర్తి నిర్మల గీతాంబ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే వాళ్లు చదువులో ఎంతో చురుకుగా ఉండగలుగుతారన్నారు. ఈ మెగా మెడికల్ క్యాంపు లో భాగంగా మెడికవర్ హాస్పిటల్స్ హనుమకొండ నుంచి సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ అమతుల్ హెచ్ పి వి టీకా గురించి అవగాహన కలిగించారు సీనియర్ డెంటిస్ట్ డాక్టర్ తబసుమ్ అఫ్ష దంత ఆరోగ్యం గురించి తగు సూచనల ందించారు అలాగే వారి టెక్నికల్ టీం వివిధ రకాలైన పరీక్షలు నిర్వహించడం జరిగింది ఇందు లో భాగంగా రక్తంలో చక్కెర శాతం , బీపీ , హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. వీరితో పాటు నర్సంపేట నుంచి కంటివైద్య నిపుణురాలు డాక్టర్ ఐశ్వర్యగారు , ఈఎన్టి వైద్యురాలు డాక్టర్ మౌనిక డిప్యుటి డీఎంహెచ్వో డాక్టర్ అహ్మద్ హాజరయ్యారు. వీరితోపాటు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ రంగశాయిపేట నుండి డాక్టర్ రమ్య వారి బృందం కూడా పాల్గొని విద్యార్థులను పరీక్షించి తగు సూచనలు మరియు ఔషధాలను అందించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపక బృందం కూడా పరీక్షలు చేయించుకొని ఎంతో ప్రయోజనాన్ని పొందారు. వరంగల్ తూర్పు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. రాధిక గారు, వైస్ ప్రిన్సిపల్ .సునిత, అధ్యాపక బృందం వారికి కృతజ్ఞతలు తెలియజేసారు వరంగల్ తూర్పు కళాశాల ఆరోగ్య పర్యవేక్షకురాలు డాక్టర్ భగవతిని కళాశాల ప్రిన్సిపల్ అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు.

# నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 8, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఆకిరెడ్డి అనూష వివాహానికి దాతల సహకారంతో బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో 6,025 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని నిరుపేద అమ్మాయి ఆకిరెడ్డి అనూష వివాహానికి ఆర్థిక సహకారం అందించిన దాతలకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలు శ్రీనివాస్, జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి, కార్యవర్గ సభ్యులు పన్నాల సదానందం, వేల్పుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జనహిత సేవలు భేష్



**మునిసిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్.**

**బెల్లంపల్లి, (జనంసాక్షి):** జనహిత సేవలు భేష్ అని మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ అన్నారు. బుధవారం ఆమె జనహిత అన్నపూర్ణ 5వ వార్షికోత్సవం సందర్భంగా జనహిత అన్నపూర్ణ 400వ సారి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఐదు సంవత్సరాలుగా నిరుపేదలు, బాటసారుల ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ, 9 సంవత్సరాలుగా బెల్లంపల్లి పట్టణంలో రక్తదాన శిబిరాలు, నేత్ర, అవయవ దాన కార్యక్రమాలు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జనహిత సభ్యులని దాతలను భేష్ అని అభినందించారు. అనంతరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచెందర్ మాట్లాడుతూ జనహిత సేవా సమితి సభ్యులు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం, నిత్య జనగణమన కార్యక్రమం, రక్తదాన శిబిరాలు, ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని, మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సేవా కార్యక్రమాలకి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని అన్నారు. అనంతరం టీపీసీసీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి మాట్లాడుతూ జనహిత సేవా సమితి సభ్యులు నిర్విరామంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు యువతకు స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా జనహిత సేవాసమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతల సహకారంతో 400 సార్లు సుమారు 27 లక్షల రూపాయల వ్యయంతో కొన్ని వేల మంది ఆకలి తీర్చడం సంతోషమని, అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగించేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు, అన్నదాతలు, జనహిత సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, శ్రేయోభిలాషులు, ప్రజలు మరియు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న మీడియా మిత్రులకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం నిర్వాహణ, సేవా కార్యక్రమాల నిర్వాహణ కొరకు స్థలం కేటాయింపు కోసం కృషి చేయాలని, సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని కోరారు. ఈసందర్భంగా నిత్య జనగణమన కార్యక్రమంలో భాద్యత వహిస్తున్న షఫీ, కొయ్యడ శంకర్ గౌడ్, జనహిత సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడెపు సతీష్, జనహిత అన్నపూర్ణ వంట మాస్టర్ నిచ్చకోల గురుస్వామిని మెమోంటో అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సింగ్, నాయకులు గెల్లి రమాకాంత్, అమ్మ ఒడి హనుమాండ్ల మధుకర్, జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు, జనహిత సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో ఉప సర్పంచులు ముందు ఉండాలి

**- బోట్ల కార్తీక్**



**చిట్యాల, (జనంసాక్షి):** గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో ఉప సర్పంచులు ముందంజలో ఉండాలని ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుబొట్ల కార్తీక్, కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఉప సర్పంచ్ ల సంఘం భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిట్యాల మండల స్థాయి ఉప సర్పంచ్ ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల కార్తీక్,జిల్లా అధ్యక్షులు గట్టు ప్రదీప్ గౌడ్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవిలు హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఉప సర్పంచ్‌లు ముందంజలో ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఉప సర్పంచ్‌ల ఐక్యతకు క్షేత్ర స్థాయిలో ఉప సర్పంచ్‌ల సంఘం నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. సర్పంచ్ లతో పాటు ఉప సర్పంచ్ లకు కూడా ప్రత్యేక విధులు అప్పచెప్పాలని ఉప సర్పంచ్ లకు గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం చిట్యాల మండల ఉప సర్పంచ్‌ల సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు ప్రదీప్ గౌడ్ తెలిపారు. ఉప సర్పంచుల చిట్యాల మండల అధ్యక్షుడిగా గుంటూరుపల్లి ఉప సర్పంచ్ ముద్దన నాగరాజు,గౌరవ అధ్యక్షులు పులి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా, కేంపల్లి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు, ఏక్ అనిల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నల్ల అశోక్, కోశాధికారిగా మర్రి సమ్మక్క,అధికార ప్రతినిధి గా సిరిపురం నరసింగం, ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల అధ్యక్షులు ఎల్దండి నరేష్, టేకుమట్ల ఉప సర్పంచ్ ఖాదర్, పాల్గొన్నారు.

## వరంగల్-కొండపర్తి ఆర్టీసీ కొత్త బస్సు సర్వీస్ ప్రారంభం



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 08 (జనంసాక్షి):** హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పరిధిలోని పలు గ్రామాల ప్రజలు గత కొద్ది రోజులుగా తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేయగా వెంటనే స్పందించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు సంబంధిత ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. దీనికి స్పందించిన ఆర్టీసీ అధికారులు వరంగల్ నుంచి కొండపర్తి వరకు కొత్త బస్సు సర్వీస్‌ను వయా తిమ్మాపూర్, సింగారం, నర్సింహులగూడెం, ముల్కలగూడెం గ్రామాల మీదుగా నడిపేలా ఏర్పాట్లు చేశారు. నేడు ప్రారంభమైన ఈ బస్సు సర్వీస్‌ను ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ.. ఈ బస్సు సర్వీస్ ద్వారా తిమ్మాపూర్, సింగారం, నర్సింహులగూడెం, ముల్కలగూడెం తదితర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు మరియు సాధారణ ప్రజలకు ఈ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ బస్సు సర్వీస్ వెళ్లే మార్గంలోని గ్రామాల ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సురక్షిత మాతృత్వ కార్యక్రమం



**కాళేశ్వరం, (జనంసాక్షి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేఫ్ మదర్ హుడ్ సురక్షిత మాతృత్వ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెన్నెపురెడ్డి మోహనరెడ్డి, ఉపసర్పంచ్ సుదీర్,వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సుస్మిత గర్భిణీ స్త్రీల ఆరోగ్యం ,పోషకాహారం , టీకాలు, వైద్య పరీక్షలు,సుఖ ప్రసవం,మాతృ మరణాలు, తల్లులు తీసుకోవలిసిన జాగ్రత్తలు, బాల్య వివాహాల నిరోదించుట మొదలగు వాటి గురించి కార్యక్రమానికి హాజరైన ప్రజలకు అవగాహన కల్పించారు.

## నూతన ఎస్సైని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



తాండూర్, (జనంసాక్షి): మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ పోలీస్ స్టేషన్ లో ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె ప్రసాద్ ను మండల బి ఆర్ ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ తాండూర్ మండల అధ్యక్షులు ఎస్ దత్తు మూర్తి, నాయకులు దత్తు దొర, ఎలుక రామచందర్, బోనగిరి చంద్రశేఖర్, పెరక రాజన్న, సాత్ బాబా, వెల్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన
# ధర్మసాగర్ గ్రామ సర్పంచ్



ధర్మసాగర్, (జనంసాక్షి): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ మాచర్ల జ్యోతి ఎలియా బుధవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం 42--43 డిగ్రీల సెల్సియస్ వరకు ఎండ తీవ్రత నమోదవుతున్న నేపథ్యంలో గ్రామస్తుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎండ దెబ్బ నివారణకు నీరు ఎక్కువగా తీసుకోవడం మంచిదని సూచించారు. అలాగే ఉదయం 11 గంటల లోపు పనులు పూర్తి చేసుకుని, ఉదయం11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాలని ఫలితంగా ఎండ దెబ్బ బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని అన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ కొంత కొమురమ్మ, వార్డు సభ్యులు నక్క పోలు, గాజ కళ్యాణి, శ్యామ్, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ
# ప్రధాన పైప్ లైన్‌కు మరమ్మత్తులు
'జనంసాక్షి' కథనానికి స్పందన



చెన్నారావుపేట, ఏప్రిల్ 8 (జనంసాక్షి): మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ కు చెన్నారావుపేట మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణధీర్ వెంటనే మరమ్మత్తులను చేయించారు. మండలంలోని చెరువు కొమ్ము తండా గ్రామంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ లీకేజీ... వృధాగా పోతున్న తాగునీరు.. అని జనం సాక్షి దినపత్రికలో వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. వెంటనే లీకేజీకి గురైన ప్రధాన పైప్ లైన్ కు సిబ్బందితో మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు.

# మాత శిశు సంరక్షణకు కృషి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి (జనంసాక్షి): ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయడం ద్వారా మాత శిశు సంరక్షణకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్.ఎం.ఓ. శ్రీధర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. శుద్ధమైన త్రాగునీరు, నాణ్యమైన పోషక ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, వ్యాధులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీల వివరాలు నమోదు చేసి సమయానుసారంగా చేసుకోవలసిన వైద్య పరీక్షలు, తీసుకోవలసిన ఆహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆసుపత్రులు, సామాజిక ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు, పల్లె, పట్టణ దవాఖానాలు, ప్రభుత్వ వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం మాతా శిశు ఆసుపత్రి ఉన్న ప్రాంతంలో వరద నీటి ఇబ్బంది ఉన్నందున త్వరలో పూర్తి కానున్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చేందుకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడతామని తెలిపారు. లక్సెట్టిపేట సామాజిక ఆసుపత్రి, బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తల నుండి వైద్యుల వరకు గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం స్టాఫ్ నర్సులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని, స్నేహపూర్వక వాతావరణం లో వైద్య చికిత్స అందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ హోమియోపతి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



వరంగల్ ఎంజీఎం, (జనంసాక్షి): హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ జన్మదినాన్ని పురస్కరించుకుని "ప్రపంచ హోమియోపతి ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ రెడ్డి కాలనీ హనుమకొండలోని శ్రీరామకృష్ణ సేవా సమితి ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఈ నెల 12వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేయనైనది అని శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభు చైతన్య , ఓరుగల్లు హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్. రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ గార్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి మరియు ఓరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజిషియన్స్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్లచే పరీక్షలు జరిపి, మందులు ఉచితంగా పంపిణీ చేయబడును. కావున ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగ పరుచుకోగలరని కోరారు.

# దినకర్మలో పాల్గొన్న మహిళ
## మండల అధ్యక్షురాలు

మహా ముత్తారం (జనంసాక్షి): ఐటి శాఖ మంత్రి శ్రీదుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు, మహా ముత్తారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అనుప వెంకటయ్య గారి తల్లి గారి (అనుప లక్ష్మి) గారి దినకర్మ లో పాల్గొన్నారు. బుధవారం మహిళా మండల్ అధ్యక్షురాలు దారం సోత్ సుజాత ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.

# విద్య, వైద్య రంగాలకు పెద్దపీట
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.



చిట్యాల, (జనంసాక్షి): ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో రూ38,152 లక్షలతో మౌలిక వసతుల కల్పన కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తూ మెనూ ప్రకారం ప్రతిరోజు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం ద్వారా ప్రభుత్వం విద్యను మరింత బలోపేతం చేస్తున్నట్లు కొనియాడారు.

## మత్స్యకారులు పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేయాలి

కాళేశ్వరం (జనంసాక్షి): జాతీయ మత్స్య అభివృద్ధి , ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం లో భాగంగా జాతీయ మత్స్య డిజిటల్ పోర్టల్ నందు ప్రతి ఒక్క మత్స్య రైతులు వారి యొక్క వ్యక్తిగతంగా వివరాలు మరియు వృత్తి వివరాలు అనగా చేపల పెంపకం , అమ్మకం , ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి చేపల వృత్తిపై ఆధారపడిన ఇతర వివరాలు నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. http: //nfdp.dof.gov.in అనే వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలి అని లేనిచో దగ్గరలోని మీ సేవ లేదా కామన్ సర్వీస్ సెంటర్ లో నమోదు చేసుకొని జిల్లా మత్స్య శాఖా కార్యాలయానికి తెలియచేయాలని ఆయన కోరారు. ఈ నమోదుకు సభ్యుని ఆధార్ కార్డు , ఆధార్ లింకు కలిగిన మొబైల్ నెంబరు , బ్యాంకు ఖాతా వివరాలు , చేపల వృత్తికి సంబంధించిన ధ్రువపత్రాలు అవసరమవుతాయి అని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల నుండి మత్స్య శాఖ నుండి వచ్చే ఏ పథకాలకైనా అర్హత లభిస్తుందని తెలిపారు.

# విద్యా వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత : ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి బ్యూరో/కాళేశ్వరం,ఏప్రిల్ 09,( జనం సాక్షి)**ప్రభుత్వం విద్య మరియు వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు .బుధవారం జంగేడు గ్రామంలోని కస్తూరి బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం మరియు మౌలిక వసతుల కల్పన కోసం రూ.38 లక్షల వ్యయంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని పేర్కొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని జంగేడు, ఘనపూర్, రేగొండ, టేకుమట్ల మండలాలలో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకులాల అభివృద్ధికి రూ.2 కోట్ల 38 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ నిధులతో గురుకులాల్లో ప్రహరీ గోడల నిర్మాణం, లైటింగ్ సదుపాయాల ఏర్పాటు, గ్రౌండ్ లెవలింగ్, వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, మరమ్మతులు తదితర పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ పనులన్నీ వేసవి సెలవుల్లో పూర్తిచేసి పున ప్రారంభం నాటికి పాఠశాలలను మరింత సదుపాయాలతో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నాటికి విద్యార్థులకు యూనిఫామ్‌లు, షూస్, పుస్తకాలు అందజేస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం ద్వారా ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. 14--15 సంవత్సరాల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్‌పీవీ టీకాలు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తూ మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూరు పోలీస్ స్టేషన్‌లో కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆకస్మిక తనిఖీ

## ప్రజల భద్రత మోసాల
## నియంత్రణ పై ప్రత్యేక దృష్టి అవసరం
## వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**భీమదేవరపల్లి:ఏప్రిల్08(జనం సాకి**ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పోలీస్ వ్యవస్థ మరింత చురుకుగా పనిచేయాలని వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు.బుధవారం మండలంలోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన,స్టేషన్ పరిసరాలు నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు.అనంతరం స్టేషన్ అధికారులు సిబ్బందితో సమావేశమై వారి పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.సురక్షితంగా గమ్యానికి చేరుకుందాం అనే కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు చైతన్యం కల్పించాలని అధికారులకు ఆదేశించారు.అలాగే సాంకేతిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని యువతను ఈ దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉంచే దిశగా కృషి చేయాలని తెలిపారు.స్టేషన్ రికార్డులను పరిశీలించిన కమిషనర్ గ్రామాల పూర్వ చరిత్ర నమోదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.అధికారులు సిబ్బంది గ్రామాల పర్యటనలను తరచూ నిర్వహిస్తూ ప్రజలతో మమేకం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత,కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి,ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో పేరెంట్ ఫెస్ట్-2026

## కుటుంబ విలువలకు అద్దం పట్టిన వేడుక
## కన్నవారి పాదాలకు పూల అర్చన
## పెద్దల ఆశీస్సులతో పులకించిన విద్యార్థులు




**మహబూబాబాద్ , ఏప్రిల్ 08(జనం సాక్షి):** మహబూ బాబాద్ జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య ఈ-టెక్నో స్కూల్ నందు హ్యాపీ క్లబ్ 2.0 లో భాగంగా పేరెంట్ ఫెస్ట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, తాతయ్యలు, అమ్మమ్మలు, నానమ్మలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల చేత పాదపూజను చేయించుకొని వారికి ఆశీస్సులు అందజేశారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ తెలియజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు, కుటుంబ పెద్దలను ఘనంగా సన్మానించారు. పుష్పాలు వేసి నమస్కరించి వారి నుండి ఆశీస్సులు పొందడం అక్కడ ఉన్న వారందరినీ ఆకట్టుకుంది. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఎప్పటికీ గుర్తుండిపోయేల బహుమతులు అందజేసి తల్లిదండ్రుల పట్ల వారికి ఉన్న ప్రేమను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్య నేర్పించడంతో పాటు నేటి ఉరుకుల పరుగుల జీవితంలో పెద్దలను గౌరవించడం, వారి విలువలను గుర్తించడం వంటి సంస్కారాన్ని పిల్లల్లో పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు,సిబ్బందికి శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మరియు డీజీఎం చేతన్ మాధుర్ లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జి మల్లేశం, కుమారస్వామి, ఏవో సుధాకర్, పి ఈ టీ లు యాకయ్య, రాకేష్ మరియు క్లాస్ టీచర్లు పాల్గొన్నారు.

# ఆర్టీజియన్ కార్మికుల సమ్మె



**తొర్రూరు ఏప్రిల్ 8 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు తొర్రూరు లో సమ్మెలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా టీఎస్ ఎన్పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ శ్రీ ధరావత్ సికిందర్ పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఒకే రూల్ ఒకే వ్యవస్థ అమలు చేయాలని ఆర్టిజన్ కార్మికులందరినీ కన్వర్షన్ ఏపీ ఎస్ ఈ బి రూల్స్ వర్తింపజేయాలని అన్మాడ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని స్పాట్ బిల్లర్స్ ఫీజు రీడ్ కార్మికులు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఇటు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు ఈరోజు నుంచి నిరువదిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ మచ్చ సతీష్ డివిజన్ చైర్మన్ పసుపులేటి మధు కన్వీనర్ బందార శ్రీను కో చైర్మన్ నాగరాజు కో కన్వీనర్ రమేష్, ప్రకాష్, ఖాజాబీ, జ్యోతి, స్వప్న, ఉపేందర్, సునీల్,శతర్ ,పాషా, హరిప్రసాద్, బంధు శ్రీను ,రామకృష్ణ ,సందీప్ ,అశోక్, పుల్లయ్య ,మధు వివిధ సెక్షన్ల నుంచి ఆర్టిజన్స్ ,అనుమ్యాన్ కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎగ్జామ్ కిట్‌లు పంపిణీ చేసిన గద్దె అనిల్ కుమార్



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 08, ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండలంలోని రాజవరం హై స్కూల్ విద్యార్థులకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ గద్దె అనిల్ కుమార్ఎగ్జామ్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని అన్నారు. విద్యార్థులను చదువులో ప్రోత్సహించడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.రాజవరం హై స్కూల్ 50 మంది విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్ ను పంపిణీ చేసినట్లు గద్దె అనిల్ కుమార్ తెలిపారు. ఎగ్జామ్ కిట్స్ అందజేసిన గద్దె అనిల్ కుమార్ ను పాఠశాల యాజమాన్యం , విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ డేవిడ్ కొమురయ్య, . ఆకుల శ్రీకాంత్, ఉపాధ్యాయులు శ్రీదేవి, పద్మదేవి, సోమేశ్వర్ పీఈటి అన్నెపు కుమార్,అటెండర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# వంగరలో మహిళా పాల డైరీ సంఘ భవనానికి భూమిపూజ



**భీమదేవరపల్లి:ఏప్రిల్08(జనం సాక్షి)** మండలంలోనివంగర గ్రామంలో మహిళా సాధికారతకు మరొక ముందడుగు పడింది.వంగర మహిళా పాల డైరీ--2 సంఘం సొంత భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జల సృజన రమేష్ మాట్లాడుతూ గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధిలో పాల డైరీ సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు.మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగడానికి ఇలాంటి సంఘాలు దోహదపడతాయని అన్నారు.మహిళా పాల డైరీ సంఘానికి సొంత భవనం నిర్మాణం జరగడం గ్రామ అభివృద్ధికి శుభసూచకమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లాల రమేష్,వార్డ్ సభ్యులు మారం సతీష్, గజ్జల రమేష్, సూపర్వైజర్ వసంతతో పాటు సంఘం కార్యవర్గ సభ్యులు కాల్వ సునీత,గౌరవేణి భాగ్య, ఆషాడపు లక్ష్మి,నీలం శోభ,మరి రాజమ్మ, బల్ల లావణ్య,బల్ల శ్రీదేవి పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు కాల్వ సంపత్,వెంగళ నారాయణ,ఏనుక శ్రీనివాస్,నల్లగోని రమేష్,నీలం బిక్షపతి, మర్రి రవి మర్రి దొడ్డయ్య తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా వంగర గ్రామంలో చేపట్టిన ఈ భవన నిర్మాణం భవిష్యత్తులో మరిన్ని అవకాశాలకు దారితీయనుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బడిబాట ప్రణాళిక సమావేశం



**పెద్దవంగర ,ఏప్రిల్ 8(జనంసాక్షి ):** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల స్కూల్ కాంప్లెక్స్ సమావేశం బుధవారం ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ అధ్యక్షతన చిట్యాల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంని విజయవంతం చేసి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని.. పాఠశాలలో నిర్వహించల్సిన అన్ని నివేదికలకు సంబంధించిన పనులు పూర్తి చేయాలని...చివరి వర్కింగ్ రోజున పేరెంట్స్ మీటింగ్ ను నిర్వహించి ప్రోగ్రెస్ కార్డ్స్ ఇవ్వాలని అన్నారు...ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు.జిల్లా స్థాయిలో చిట్యాల కాంప్లెక్స్ అన్ని అంశాలలో ముందంజలో ఉంటుందని ఉపాధ్యాయులను అభినందించారు. సమావేశంలో కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఇంటి పన్ను డబ్బులు సొంతానికి వాడుకున్న కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

## ఎంపీడీవో ఆయేషా పర్వీన్‌కు ఫిర్యాదు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 8 ( జనం సాక్షి):** ఇంటి పన్ను డబ్బులు ఎస్టీవోలో జమ చేయకుండా సొంతానికి వాడుకున్న కందిగడ్డ తండా పంచాయతీ కార్యదర్శి మధు పై చర్యలు తీసుకోవాలని కందిగడ్డ తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గుగులోతు స్వామి నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం చెన్నారావుపేట ఎంపీడీవో ఆయేషా పర్వీన్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల ముందు నామినేషన్ ఫీజు రూ. 1 వేయి, ఇంటి పన్ను డబ్బులు 2025 మార్చి వరకు చెల్లించి రసీదు తీసుకున్న అది చెల్లదని నామినేషన్ వేయాలంటే మళ్ళీ చెల్లించాలని కోరగా మళ్లీ 2025 మార్చి వరకు ఇంటి పన్ను డబ్బులను చెల్లించినట్లు తెలిపారు. గ్రామంలో సర్పంచ్ గా బరిలో నిలిచిన ముగ్గురు అభ్యర్థులు, అలాగే వార్డు సభ్యుల వద్ద సుమారు రూ.20 వేల వరకు కట్టించుకొని ఎస్టీవోలో జమ చేయకుండా తన సొంతానికి వాడుకున్నాడని తెలిపారు. ఇంటి పన్ను డబ్బులు అదనంగా కట్టించుకున్నావని మా డబ్బులు మాకు చెల్లించాలని అడగగా తిరిగి ఇవ్వడం లేదని తెలిపారు. వెంటనే నిధుల దుర్వినియోగంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పంచాయతీ కార్యదర్శి మధు పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ భూక్య సుమలత పసర గ్రామ పంచాయతీ



**గోవిందరావుపేట.( జనం సాక్షి ). ఏప్రిల్. 08.04.26.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పసర సర్పంచ్ భూక్య సుమలత అన్నారు. బుధవారం పస్రా-4 అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ సుమలత ఆధ్వర్యంలో అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీ(ఏ ఎల్ ఎం ఎస్ సి) సమావేశము ఏర్పాటు చేసుకోనైనది సమావేశంలో గర్భిణీ బాలింతలు, పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడీ. కేంద్రాల ద్వారా అందించే సేవల గురించి. తెలియజేయడమైనది. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంగన్వాడి సేవలు ఉపయోగించుకోవాలని, బరువు తక్కువ పిల్లలకు తప్పకుండా అంగన్వాడి ద్వారా సరఫరా అయ్యే పౌష్టికాహారాన్ని తినిపించాలని సూచించనైనది మూడు సంవత్సరాల నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని చర్చించనైనది అంగన్వాడి కేంద్రం బలోపేతం కావడం కోసం ఏ ఎల్ ఎం ఎస్ సి సహాయంగా ఉంటుందని చర్చించుకోనైనది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఆర్. శారద, అంగన్వాడి టీచర్ పద్మారాణి, ఆశ వర్కర్ శ్యామల , ఆయా రాజ్యం మరియు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# సర్పంచ్ కక్ష సాధింపు తోనే సీనియర్ మేట్ తొలగింపు

- విధుల్లోకి తీసుకోవాలని వేడుకుంటున్న సీనియర్ మేట్
- సర్పంచ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడు అంటున్న పాలకవర్గం



**శాయంపేట, ఏప్రిల్ 8 (జనం సాక్షి )**శాయంపేట మండలం లోని కాట్రపల్లి గ్రామంలో సీనియర్ మేట్ తొలగింపు కక్ష సాధింపు చర్యతోనే జరిగిందని సీనియర్ మేట్ రంజిత్ ఆరోపిస్తున్నాడు. శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ మేట్ రంజిత్ మాట్లాడుతూ.. గత ఏడు సంవత్సరాలుగా ఎలాంటి జీతం లేకుండా సీనియర్ మేట్ గా పనిచేస్తున్న నన్ను ఎలాంటి తప్పు చేయకున్నా ,తప్పు చేశాడని స్థానిక సర్పంచ్ అసత్య ప్రచారాలు చేసి, గ్రామసభ లో తీర్మానం చేసి తనని తొలగించారని ఆరోపిస్తున్నాడు. సీనియర్ మేటుగా చెట్లు నాటడానికి వెళితే నా అకౌంట్ లో డబ్బులు పడితే పని చేయకుండానే డబ్బులు తీసుకుంటున్నాడని గ్రామంలో అసత్యం ప్రచారం చేస్తున్నాడు. ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తుంటే కాంగ్రెస్ కార్యకర్తలకు పని పెట్టడం లేదు,బిఆర్ఎస్ నాయకులకు పని పెడుతున్నావని అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడు. నేను ఏ పార్టీకి చెందిన వాడిని కాదని అందరికీ పని పెడుతున్నానని చెప్పినా కూడా నాపై కక్ష సాధింపుతో కొంతమంది తన అనుచరులతో తప్పుడు ప్రచారం చేయించి సీనియర్ మేటుగా చేస్తున్న నన్ను గ్రామసభ పెట్టి తీర్మానం చేయించి తొలగించాడని ఆరోపిస్తున్నాడు . సీనియర్ మేట్ గా గత ఏడు సంవత్సరాలుగా పారదర్శకంగా పనిచేశానని, నా ఉద్యోగం నాకు ఇప్పించాలని సీనియర్ రంజిత్ వేడుకుంటున్నాడు. కాట్రపల్లి ఉప సర్పంచ్ బిక్షపతి మాట్లాడుతూ.. పాలకవర్గానికి తెలియకుండానే తన లెటర్ ప్యాడ్ మీద కొత్త మెట్ల పేర్లను అధికారులకు పంపినట్లు ఉప సర్పంచ్ బిక్షపతి ఆరోపిస్తున్నాడు. సీనియర్ మేట్ తొలగింపు చర్య అనేది సరైనది కాదని, భయం ఉండాలని తీర్మానం రాస్తే ,తొలగించారని ప్రచారం చేశారని అన్నారు. పాలకవర్గాన్ని సంప్రదించకుండా సర్పంచ్ తనకి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ సంఘాల బిక్షపతి, గోపరాజు చేరాలు, పోలు రంజిత్, పోలు అశోక్,సంఘాల మహిపాల్, అజ్మీర ధన్సింగ్, ఇర్పు రెడ్డి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

## చైర్మెన్ డా.జి. సంధ్యారాణి



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 08(జనంసాక్షి):**క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో లబ్ధిదారుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మున్సిపల్ చైర్మెన్ డా.గోడిసెల సంధ్యారాణి-రాజరమేష్ అన్నారు. చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా డబుల్ బెడ్రూం ఇళ్లను కౌన్సిలర్లతో బుధవారం సందర్శించి లబ్ధిదారుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో త్రాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను పరిష్కరించడంతో పాటు ఇళ్ల ప్రక్కన ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. లబ్ధిదారులు వారికి కేటాయించిన ఇళ్లలోకి రావాలని కోరారు. మంత్రి వివేక్, మున్సిపల్ అధికారుల సహకారంతో త్వరలోనే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తావ ని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు డా. రాజరమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు మాట్లాడుతూ రాజకీయ లబ్ధికోసమే ఎలాంటి సౌకర్యాలను లేని ఇళ్లను అర్హులకు మంజూరు చేశారే తప్ప సదుపాయాలను కల్పించడంలో మంత్రి వివేక్ విఫలమయ్యారని పేర్కొనారు. నిరుపేదలు అద్దె కొంపలో ఉండలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే స్పందించి ఇళ్లలోకి నీరు అందించి రోడ్లు, డ్రైనేజీ ఇతర సమస్యలకు మంత్రి పరిష్కారం చూపాలన్నారు. అనంతరం చైర్మెన్, వైస్ చైర్మెన్ దంపతులను లబ్ధిదారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మిట్టపల్లి సరిత - శ్రీనివాస్, కౌన్సిలర్లు కౌడగోని సాంబయ్య, శంకర్, ముని, వీణంక శ్రీనివాస్, భూమయ్య గౌడ్, శశికుమార్, రాజశేఖర్, కృపానందం, స్వర్ణలత, సంధ్యారాణి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ క్విజ్ పోటీలలో వంద సర్టిఫికేట్లు సాధించిన విద్యార్థి



**కాటారం, ఏప్రిల్ 08 ( జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపల్లి గ్రామానికి చెందిన చీమల కౌశిక్ విద్యార్థి ప్రతిభ కనబరిచారు.విద్యార్థులు మొబైల్ తో గడిపే సమయాన్ని విజ్ఞానం, సృజనాత్మకత పెంపొందించేందుకు ఉపయోగపడే విధంగా ఓ ఉపాధ్యాయుడు తీర్చిదిద్దారు. విద్యార్థులకు ఆన్ లైన్ లో నిర్వహించే వివిధ రకాలైన కోర్సులను, క్విజ్ లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బొల్లం సతీష్ పరిచయం చేశాడు. చాలామంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నప్పటికీ చీమల కౌశిక్ అనే విద్యార్థి మాత్రం ఏకంగా ఆన్లైన్ కోర్సులలో, క్విజ్ లలో కలిపి మొత్తంగా 100 సర్టిఫికెట్స్ సాధిచాడు. చీమల కౌశిక్ కాటారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి కౌశిక్ ప్రత్యేక అవసరాలు గల వైకల్యంతో పోరు సాగిస్తూ , విద్యనభ్యసిస్తునాడు. తన మూడవ ఏట నుండి అంతు చిక్కని వ్యాధి వల్ల వైకల్యంతో బాధపడుతున్నాడు. చదువులో చాలా చురుకైన విద్యార్థి. ఆన్లైన్ కోర్సులలో ఆసక్తి కనబరచడంతో ఉపాధ్యాయుడు బొల్లం సతీష్ వెన్నంటి ఉండి, సందేహాలను నివృత్తి చేస్తూ ప్రోత్సహించడంతో విద్యార్థి పదో తరగతి చదువుతున్న పది నెలల్లో వివిధ కోర్సులలో, క్విజ్ లలో 100 సర్టిఫికెట్స్ సాధించాడు. విద్యార్థి ఈ ఘనత సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమలింగం అభినందించారు. ఘనత సాధించిన కౌశిక్ అనే విద్యార్థి ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. విద్యార్థి నీ ఉపాధ్యాయులందరూ సత్కరించారు. .తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## గుడుంబా పట్టివేత, ఇద్దరిపై కేసు

**కాటారం ఏప్రిల్ 8 ( జనం సాక్షి):** కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన వ్యక్తులు గుడుంబా తరలిస్తున్న క్రమంలో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. లావుడియా రేఖ నాయక్, గుగులోతు తిరుపతి అను వ్యక్తులు ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తయారుచేసి గంగారం చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలకు అమ్మాలనే ఉద్దేశంతో గుడుంబాను క్యాన్ల లో నింపుకొని వెళుతుండగా పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ముల్కల లక్ష్మయ్యకు పరామర్శ

**మహదేవపూర్, ఏప్రిల్ 8 జ(నం సాక్షి) :** సూరారం గ్రామానికి చెందిన ముల్కల్ల లక్ష్మయ్య ప్రమాదవశాత్తు కిందపడి చెయ్యి విరుగగా హాస్పటల్ వెళ్లి చికిత్స చేసుకొని తిరిగి తన నివాసానికి వచ్చిన అనంతరం రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ అయిత ప్రకాష్ రెడ్డి. సమాచారం తెలుసుకొని సూరారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. లక్ష్మయ్యను ఓదార్చి ధైర్యంగా ఉండాలని అన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**తాండూర్, ఏప్రిల్ 08( జనం సాక్షి) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలంలోని చంద్రపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామస్థులందరూ సహకరించి ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేలా తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుమలత, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచి సేవలు అభినందనీయం

- **మంచినీటి కొరత లేకుండా కొత్త మోటర్ ను ఏర్పాటుచేసిన సర్పంచ్ హసీనా బాను.**

మహదేవపూర్ :ఏప్రిల్ 8 (జనంసాక్షి) మాదేపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటో వార్డ్ లో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఎండాకాలంలో మంచినీటి కొడతా రాకుండా ఉండేందుకు పంచాయతీ పాలకవర్గంతో కలిసి బోరుకు కొత్తమోటర్ ను అమర్చి మంచినీటి కొరత లేకుండా ఉండేందుకు ప్రజలకు అందించే విధంగా కృషి చేసిన మనీ సర్పంచ్ అన్నారు. అదేవిధంగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న కాలనీ వాసుల కష్టాలు ఒక్కసారిగా తొలగిపోయి వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిచిందని మా నమ్మకాన్ని నిలబెట్టుకున్న మా నాయకురాలు అని ప్రజలు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్. ఉప సర్పంచ్ శ్రీజ. గడ్డం స్వామి. హస్రార్ ఖురేష్. శేఖర్. గ్రామపంచాయతీ పాలకవర్గం తో పాటు పంచాయతీ కార్యదర్శి కల్పన. లింగాల రామయ్య రామ్ దాస్ ధర్మయ్య. మెరుగు లక్ష్మణ్. జక్కయ్య. కాలనీవాసులు ఉన్నారు.



# నిద్రావ్యవస్థలో సివిల్ సప్లై అధికారులు!

బిల్లు రేటు కాకుండా అదనంగా పెద్ద మొత్తంలో అక్రమంగా వసూలు చేస్తున్న సొమ్ముతో వాహనాల వాయిదాలను (ఫైనాన్స్) చెల్లింపులు చేస్తున్నట్లు వారే స్వయంగా చెప్పడం విశేషం. అంటే ఈ అక్రమ వసూళ్ల వ్యవహారమంతా సివిల్ సప్లై అధికారులకు తెలిసి జరుగుతున్నట్లు అధికారులకు వాటాల రూపంలో అందడంతోనే తనిఖీలు కానీ అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోకుండా ఉండడంతో పలు అనుమానాలకు తావిస్తున్నాయి అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా ప్రజలను దోపిడీ చేస్తుంటే ఖండించాల్సిన అధికారులే గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు కొమ్ము కాయడం అన్యాయం అని ప్రజలు అంటున్నారు. ఈ వ్యవహారం అంతా బట్టబయలు అయినా కూడా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రజలు బహిర్గతంగానే చర్చించుకుంటున్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అక్రమంగా గ్యాస్ సిలిండర్లపై అధిక మొత్తంలో సర్వీస్ చార్జిల నెపంతో ప్రజలను పట్టిపీడిస్తున్న గ్యాస్ ఏజెన్సీ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పూర్తి ఆధారాలతో జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు వాస్తవాలను సమర్పించడం జరుగుతుందని బాధితులు తెలిపారు.

# బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత


**స్టేషన్ ఘన్పూర్, మార్చి 08 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో ని శివునిపల్లి గ్రామానికి చెందిన చాతరబోయిన సత్యనారాయణ (54) గత నెల 31న మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న1988 టెన్త్ బ్యాచ్ తమ సహాధ్యాయి కుటుంబానికి ఆ బ్యాచ్ విద్యార్థులు కలిసి 31వెయ్యి 100 ఆర్థిక సహాయం అందించారు. టెన్త్?1988 బ్యాచ్ విద్యార్థులు కలిసి జమ చేసిన ?31100 మొత్తా న్ని ఆ బ్యాచ్ కు చెందిన మంగు జయప్రకాశ్ కొండ రవి, గౌరిశెట్టి అనిల్ బుధవారం సాయంత్రం ఆ కుటుంబాన్ని కలిసి సత్యనారాయణ భార్యకు అతని ఇద్దరు కూతుళ్ళకు ఇట్టి మొత్తాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ మాట్లాడు తూ బాల్యంలో ఒకే స్కూల్లో కలిసి పదో తరగతి వరకు చదువుకున్నామని, స్కూల్ రోజుల్లో క్రికెట్ బాగా ఆడేవాడని, ఓపెనింగ్ బ్యాటర్ గా బరి లోకి దిగి పించ్



హిట్టర్ గా తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు కొట్టేవాడని,జట్టు తరపున వికెట్ కీపింగ్ కూడా చేసేవాడని గుర్తు చేసుకున్నారు. తదనంతరం భవన నిర్మాణ కార్మికుడిగా స్కిల్ వర్కర్ అని పేరు తెచ్చుకున్నాడని అన్నారు. సత్యనారాయణకు భార్య. ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరు కూతుళ్ల పెళ్లిళ్లు అయ్యాయని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా బొమ్మనబోయిన వెంకన్న యాదవ్

**తొర్రూరు ఏప్రిల్ 8 ( జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన బొమ్మనబోయిన వెంకన్న యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలనుసారం జిల్లా డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా నియమించడం జరిగింది. ఈసందర్భంగా వెంకన్న యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఉన్నత పదవులు రావాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని



పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసినందుకు అధిష్టానం నన్ను గుర్తించి జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు నాపై మరింత బాధ్యత పెరిగిందని తెలుపుతూ పార్టీ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి,స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, టిపిసిసి అధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి, జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమకి,జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# చైన్‌సిస్టమ్ మోసాల వల

షేప్ షాప్ పేరుతో మరి మోసం చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల సైతం ఈ మోసంలో పావులుగా మారారు. మండలంలోని దుంపలగూడెం గ్రామంలో మహిళా సంఘం ప్రతినిధి, ఒక నకిలీ ఆర్ఎంపి వైద్యుడు హైదరాబాద్ కు చెందిన మహిళతో కలిసి వందలాది మంది దగ్గర సహారా పేరుతో వేలాది రూపాయలు కట్టించారు. కంపెనీ మూతపడిందని యజమాని జైలు పాలు అయ్యాడని, చెప్పి డబ్బులు తిరిగి ఇప్పించకుండా ముఖం చాటేస్తున్నారు. ఎల్బీనగర్ రామ్ నగర్ మాన్య తండా దుంపలగూడెం గ్రామాలలో తెలిసిన వాళ్లను కులం పేరుతో అందిన కాడికి చేర్పించి, ఇప్పుడు మాకు ఏ పాపము తెలియదని చిలుక పలుకులు పలుకుతూ మేమే గొప్ప అన్నట్టు తిరుగుతున్నారు.

**డబ్బులు కట్టి సుమారు 17 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు తిరిగి రాలేదు : సయ్యద్ యాకూబీ ఎల్బీనగర్ బాధితురాలు**

సహారా లో డబ్బులు డిపాజిట్ చేస్తే డబుల్ త్రిబుల్ అవుతాయంటూ మహిళా సంఘాల ప్రతినిధి ఆర్ఎంపి వైద్యుడు వచ్చి డబ్బులు కట్టించుకున్నారు. నా బిడ్డ సంవత్సరం వయసులో డబ్బులు కడితే బిడ్డ పెళ్లయిపోయి కాపురానికి పోయిన ఇప్పటివరకు డబ్బులు రాలేదు. పట్టా తీసుకొని పోతే బిడ్డ పేరు మీద ట్రాన్సుర్ చేస్తామంటూ మరో రెండు మూడు వేలు ఖర్చు అవుతాయంటున్నారు. నేనే కాదు నాలాంటి బాధితులు ఈ ఊరిలో ఇంకా చాలామంది ఉన్నారు. దయచేసి అందరికి న్యాయం జరిపించండి.

## నకిలీ విత్తనాల నియంత్రణపై కఠిన చర్యలు

కొనుగోలు చేసేలా రైతులకు వివరించాలని తెలిపారు. గ్రామాలలో దళారులు ఎవరైనా విడిగా పత్తి విత్తనాలు విక్రయించినట్లయితే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. నకిలీ, నిషేధిత పత్తి విత్తనాల వినియోగం కారణంగా పెరిగే కలుపు తొలగించేందుకు గ్లైపోసిట్ మందు పిచికారి చేయడంతో భూసారం దెబ్బతింటుందని, క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సిబ్బంది విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించాలని, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేపట్టాలని తెలిపారు. రైతులు ప్రభుత్వ అనుమతి గల విత్తనాలు మాత్రమే వినియోగించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల వద్ద నకిలీ విత్తనాలు వాడకం వలన రైతులకు, పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించాలని తెలిపారు. లైసెన్సు లేని దుకాణాల ద్వారా విక్రయించే ఏ విత్తనమైన నకిలీ విత్తనంగానే పరిగణించబడుతుందని, రైతులు లైసెన్సు గల షాపుల ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని, సంబంధిత షాపుల వద్ద నుండి రసీదులు తీసుకోవాలని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ గత సంవత్సరము జిల్లాలో 17 కేసులు నమోదు చేసి 54 మందిని అరెస్టు చేయడం జరిగిందని, సుమారుగా 14 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. విత్తనం నాటే సమయానికి ముందే పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రారంభించి నకిలీ విత్తనాలను అరికట్టడంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

## బిఆర్ఎస్ కౌన్సిలర్లకు సన్మానం



**ఖానాపూర్ ఏప్రిల్ 08 (జనం సాక్షి) :** నూతనంగా కౌన్సిల్ ఏర్పడ్డాక బి.ఆర్.ఎస్ కౌన్సిల్ సభ్యులను చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా సన్మానించారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిల్ సభ్యుల నివాసాలకు వెళ్లి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కలిసికట్టుగా పట్టణ అభివృద్ధికి కృషి చేయాల్సిందిగా చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిల్ సభ్యులు బొప్పారపు సత్యవతి, బండి పెల్లి సింధుజ ప్రకాష్ గౌడ్, గుమ్ముల ఆనంద్ కుమార్ లతోపాటు పార్టీ శ్రేణులు అంకం మహేందర్, ఆకుల శ్రీనివాస్, ఎనుగందుల నారాయణ, రవీందర్ రెడ్డి, బొప్పారపు రాజ్ కుమార్, నారాయణ, అజయ్, తదితరులు పాల్గొన్నారు.